మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 27.4.2025

హైదరాబాద్ HYDERABAD

సంపుటి (Volume): 14
సంచిక (Issue): 322
వెల (Price) రూ.8.00

పేజీలు: 16+4+ 32 పేజీల ఆదివారం అనుబంధం
Pages: 16+4+ 32 Pages SUNDAY supplement

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## కొనుగోలు కేంద్రంలో కుప్పకూలిన రైతు

వడ్లు అమ్మేందుకు 3 రోజులుగా నిరీక్షణ
ఎండలో ధాన్యం నేర్పుతూ పడిగాపులు
వడదెబ్బ తో మృతిచెందిన హనుమయ్య
చేర్యాల మండలం ఆకునూరులో ఘటన

› 2



## అందాల పోటీలకు విద్యార్థులను ఆహ్వానిస్తం

బీసీ గురుకుల విద్యార్థులకు సత్కారంలో మంత్రి పొన్నం › 9


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Vencobb CHICKEN
Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 60 | 120 | 206 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 142 | 234 |

Conditions Apply
Issued in the interest of consumers




# ‘పోరు’గల్లు దారిలోన.. తరలింది తెలంగాణ

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ నేడే

- కేసీఆర్ కోసం కదులుతున్న పల్లె, పట్నం
- స్వచ్ఛందంగా తరలివెళ్తున్న సబ్బండవర్ణాలు
- కనీవినీ ఎరుగని రీతిలో మహాసభ ఏర్పాట్లు
- బండెనక బండి కట్టి పయనమైన గులాబీ దండు
- ఊరూరా.. బీఆర్ఎస్ జెండాల ఆవిష్కరణ
- హెల్ప్‌లైన్ నంబర్ 90142 06465 ఏర్పాటు
- లక్షలాదిగా తరలిరండి.. కేటీఆర్ పిలుపు



## జాతరను తలపిస్తున్న ఎల్కతుర్తి తొవ్వలు

తెలంగాణ కోసమే పుట్టి.. తెలంగాణను సాధించిన ఇంటిపార్టీ 25 ఏండ్ల పండుగ సందర్భంగా తెలంగాణ గులాబీ తోటలా మారింది. ఆదివారం జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ జాతరకు ఓరుగల్లులో బాహుబలి వేదిక కనీవినీ ఎరుగని రీతిలో సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ‘చలో వరంగల్’ అంటూ మహాసభ వైపు సాగుతున్న రహదారులన్నీ గులాబీ సేనల ఈలలు.. ‘జై తెలంగాణ’ నినాదాలతో హోరెత్తుతున్నాయి. ‘గులాబీ జెండా పట్టి.. బండెనక బండి కట్టి..’ ఎడ్లబండ్లు మొదలు తీరొక్క వాహన శ్రేణులన్నీ రయ్యిరయ్యిన గులాబీ సంబురానికి దూసుకుపోతున్నాయి. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీలో ఆగమైన రైతన్నలు.. రైతు కూలీలు.. దగాపడ్డ ఆడబిడ్డలు.. ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ ఆటోడ్రైవర్లు.. ‘కొలువుల కల’ చెదిరిపోయిన నిరుద్యోగులు.. వంచనకు గురైన చిరుద్యోగులు.. కార్మికులు సహా సబ్బండ వర్ణాలవారు రాష్ట్రం నలుమూలల నుంచీ స్వచ్ఛందంగా సభకు బైలెల్లుతున్నారు. ఊరూరా.. వాడవాడలా బీఆర్ఎస్ జెండాలను ఎగరేసి సభా ప్రాంగణం ఎల్కతుర్తి వైపు గులాబీ సైనికులు కదులుతున్నారు. ‘మార్పు’ అంటూ నమ్మి ఎన్నుకున్న సర్కారు పాలనలో ఆశలు సన్నగిల్లిన జనమంతా ఆర్తిగా సభా వేదిక పైనుంచి జననేత కేసీఆర్ చూపే దశదిశ కోసం ఎదురుచూస్తున్నారు. › 5

## కాలగర్భంలోకి ఎస్ఎల్‌బీసీ సొరంగం!

నల్లగొండ చిరకాల స్వప్నాన్ని చిదిమేసిన కాంగ్రెస్ సర్కారు › 4


